| PUBLICATION | EDITION | DATE |
|---|---|---|
| Andhra Jyoti | Hyderabad | 16/04/2017 |

# రూ.12,000 కోట్ల టర్నోవర్ లక్ష్యం

- వచ్చే మార్చి నాటికి కామధేను గ్రూప్ టార్గెట్
- తెలంగాణ మార్కెట్లోకి ఇంటర్‌లాక్ స్టీల్ విడుదల

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): నిర్మాణ రంగంలో ఉపయోగించే స్టీల్ ఉత్పత్తులను తయారు చేస్తున్న కామధేను గ్రూప్ వచ్చే మార్చి నాటికి (2017-18 చివరికల్లా) 12,000 కోట్ల రూపాయల టర్నోవర్‌ను సాధించాలన్న లక్ష్యంతో ఉంది. గడచిన ఆర్థిక సంవత్సరంలో ఈ గ్రూప్ దాదాపు 8,000 కోట్ల రూపాయల టర్నోవర్‌ను నమోదు చేసింది. తాజాగా ఈ గ్రూప్‌నకు చెందిన కామధేను లిమిటెడ్.. ఇంటర్‌లాక్ స్టీల్‌ను తెలంగాణ మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ సందర్భంగా కంపెనీ డైరెక్టర్ సునీల్ అగర్వాల్ శనివారంనాడిక్కడ విలేకరులతో మాట్లాడారు. ఇంటర్‌లాక్ స్టీల్ సాధారణ స్టీల్‌తో పోల్చితే రెండున్నరెట్లు అధిక శక్తివంతమైందని, దీని ద్వారా కంపెనీ టర్నోవర్ 50 శాతం వృద్ధి చెందుతుందన్న నమ్మకం ఉందని ఆయన చేశారు. ఈ స్టీల్ టన్ను ధర 45,000 రూపాయలని, సాధారణ స్టీల్‌తో పోల్చితే 2,000 రూపాయలు అధికమని చెప్పారు. దేశవ్యాప్తంగా 60కి పైగా ఫ్రాంచైజీ ప్లాంట్లలో తమ ఉక్కు ఉత్పత్తులు తయారు అవుతున్నాయని, కంపెనీ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 45 లక్షల టన్నులుగా ఉందని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 300 మంది డీలర్లు ఉన్నారని, కంపెనీ మొత్తం టర్నోవర్‌లో రెండు రాష్ట్రాల వాటా ఆరేడు శాతంగా




సమావేశంలో మాట్లాడుతున్న సునీల్ అగర్వాల్

ఉందని ఆయన చెప్పారు. గృహ నిర్మాణాల్లో వృద్ధి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కారణంగా ఉక్కు వినియోగం రానున్న కాలంలో మరింతగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాదిలో ఉక్కు ధరలు మరింతగా పెరగడానికి అవకాశం ఉందని చెప్పారు. చైనా ఉక్కును కట్టడి చేసేందుకు ప్రభుత్వం కృషి చేయడం వల్ల దిగుమతులు తగ్గిపోయినట్టు ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.